
# సమస్యల 'తోరణం'

- కూర్పు: సుధాకర్ అత్తిలి.

1. బాబ్, టిమ్, లిసా ఒకే కార్యాలయములో పనిచేసే సహోద్యోగులు. వారి ఎత్తులలో మాత్రమూ చాలా తేడా ఉంది. టిమ్, లిసా కంటే 14 అంగుళములు ఎత్తు. టిమ్‌కి - బాబ్‌కి ఎత్తులలో తేడా, బాబ్‌కి లిసాకి ఎత్తులలో తేడా కంటే 2 అంగుళములు తక్కువ. టిమ్ 6 అడుగుల 6 అంగుళములతో వారి ముగ్గురిలో ఎత్తు. అయితే బాబ్, లిసాల ఎత్తులు ఎంతెంత?
2. ఒక పెద్ద కుటుంబములో ఏడుగురు కుమారులు ఉన్నారు. వారిలో ప్రతి ఒక్కరికి ఒక సోదరి ఉంది. అయితే ఆ కుటుంబములో ఎంతమంది ఉన్నట్లు?
3. ఒక రైతు 30 కోడి గుడ్లను 20 కోడి పెట్టలు పొదగడానికి 21 రోజులు పట్టినట్లు గమనించాడు. అయితే 30 కోడి పెట్టలు అన్నే గుడ్లను పొదగడానికి ఎన్ని రోజులు పడుతుంది?
4. $\text{Sin } 25^0 \times \text{Cos } 25^0 \times \text{Tan } 25^0 \times \text{Cosec } 25^0 \times \text{Sec } 25^0 \times \text{Cot } 25^0$ విలువ ఎంత?
5. ఓ రాకుమారి దుస్తులు ప్రక్క పటములో చూపినట్లు తయారు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే దాని క్రింది వృత్తాకారకైవారము యొక్క వ్యాసము 2.1 మీటర్లు, పైన వృత్తాకార కైవారము యొక్క వ్యాసము 0.7 మీటర్లు, ఎత్తు 1.61 మీటర్లు. అయినచో ఆ దుస్తులు కుట్టడానికి కావలసిన గుడ్డ వైశాల్యము ఎంత?



పటము A

6. ఒక వ్యాపారి మూడు రకముల కాఫీ పౌడర్లను, మూడు వేరువేరు ఖరీదులకు కొని, వాటన్నిటిని కలిపి ఒకే ధరకు అమ్మడం చేస్తాడు. అతను 17 పౌన్లను - పౌను $30 వంతున, 18 పౌన్లను - పౌను $25 వంతున, 20 పౌన్లను పౌను $22.50 వంతున కొని, పౌను $27.50 వంతున అమ్మినచో అతనికి ఎంత లాభము/నష్టము వచ్చెనో కనుక్కోండి.

సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ డిశంబరు 15. మీ సమాధానములు తపాలా ఉత్తరము ద్వారా గాని, ఈ-మెయిలు ద్వారా గాని ఈ క్రింది చిరునామాకు పంపవచ్చు.

Mailing Address: **Editor, Sanghamitra, 12450 Lyric Ct. Saint Louis, MO 63146.**
**e-mail : susri@sanghamitra.org**